# మూడు గ్లాసులు

గుమ్మళ్ళ ప్రసాదరావు

వేసవికాలం.

సెక్రెటేరియట్ మూడో అంతస్తులో అ దొక చిన్న గది. అండర్ సెక్రెటరీ ఆఫీసులో ఉండవలసిన హంగులన్నీ ఉన్నాయి.

శ్యామలరావు తన టేబుల్ మీద దొంతర్లుగా పేరుకుపోయిన ఫైళ్లలో ఏది ముందు చూడాలో తెలియక తికమక పడుతూ ఆనాటి ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లోని శీర్షికలు చూస్తున్నాడు.

"లోపలికి రవచ్చా, సార్?" అని వినిపించగానే శ్యామలరావు పేపరు మడిచి ఒక ఫైలు తీసుకున్నాడు.

"రండి, కూర్చోండి" అన్నాడు.

ఆ వ్యక్తి ఎంత దూరం నుంచి వచ్చాడో - "కాస్త మంచినీళ్లు తెప్పించి పెడతారా?" అన్నాడు అతను కూర్చుంటూనే.

శ్యామలరావుకి ఆశ్చర్యం వేసింది. ఏ పనిమీద వచ్చాడో ఆ పని మాట ప్రస్తావించకుండా మంచినీళ్లు అడుగుతున్నాడు.

[ఈ కథకు, మంచినీళ్ల గ్లాసుకు సంబంధం ఉంది కాబట్టి అధిక ప్రసంగం అనుకోకండి.]

బెల్ నొక్కాడు శ్యామలరావు.

వచ్చిన ప్యూను చంద్రంతో - "వీరికి మంచినీళ్లు తెచ్చి ఇయ్యి" అన్నాడు. చంద్రం మేజా సొరుగులోంచి గాజు గ్లాసు తీసుకొని బయటకు వెళ్లాడు.

ఆ వచ్చిన పెద్దమనిషి ఆరు నెలల క్రితం తను పెట్టుకున్న అర్జీ విషయం చెప్పి - "ఈ రోజు ఆర్డర్లు వస్తాయి, రేపు వస్తాయని కళ్లు కాయలు కాచినట్లు చూస్తున్నాను. ముఖ్యమంత్రిగారేమో సచివాలయంలో ఎలాంటి పని అయినా చిటికల మీద జరిగిపోతుంది అంటున్నారు. మరి నా దరఖాస్తు ఏమైంది? అయ్యా! తమరు కలుగజేసుకోవాలి. లేకపోతే..."

ఈలోగా చంద్రం వెళ్లి నీళ్ల గ్లాసు టేబులు మీద పెట్టి వెళ్లిపోయాడు.

ఆ వచ్చిన వ్యక్తి గ్లాసు తీసుకోబోతే పొరపాటున గ్లాసు దొర్లిపోయి ఒక ఫైలు తడిసిపోయింది. శ్యామలరావు అందుకు బాధపడలేదు. 'అమ్మో! గ్లాసు ముక్కలైపోయిందే' అని బాధపడ్డాడు.

"సారీ! మీరు నీళ్లు త్రాగలేదు. వేరే గ్లాసు లేదు."

"క్షమించండి! తప్పు నాదే. నీళ్లకేం, బైట తాగుతాను. మీరు నా పని చేసి పెట్టండి."

శ్యామలరావు అత నిచ్చిన వివరాలు నోట్ చేసుకొని "వారం పది రోజుల్లో పని జరగకపోతే మళ్లీ రండి" అన్నాడు.

"తప్పుతుందా!" అంటూ అతను వెళ్లిపోయాడు.

[ఇంక కథను అవధరింపుడు]

గ్లాసు ముఖ్యం! అది లేకపోతే తనూ నీళ్లు తాగలేడు. శ్యామలరావు ఫోను తీసి స్టోర్సు డిపార్టుమెంటుకి రింగ్ చేశాడు.- స్టోర్సు డిపార్టుమెంటు అండర్ సెక్రటరీ అవతల నుంచి మాట్లాడుతూ - "గ్లాసుకేం భాగ్యం? ఎస్.ఓ. జోగారావుతో చెప్తాను. మీకు గ్లాసు దొరక్కపోతే అతనితోనే మాట్లాడండి. నేను ఒక మీటింగుకి వెళ్తున్నాను" అన్నాడు.

అరగంట వరకు ఆ రాబోయే గ్లాసు కోసం ఎదురుచూస్తూ ఏ ఫైలూ చూడకుండా కూర్చున్నాడు.

ఫోను మోగింది.

"నేను జోగారావుని మాట్లాడుతున్నాను. యు.ఎస్. గారితో మీకు గ్లాసు కావా లన్నారుట.



దయచేసి ఒక నోట్ వంపించండి. మీకు గతంలో గ్లాసు ఎప్పు డిచ్చింది? అది ఏమైంది? వివరంగా రాయండి... సారీ, సర్, రూల్సు అలా ఉన్నాయి. గ్లాసు అయినా, పైవురైటరైనా అంతే!"

"... ..."

"అ దొక ఫార్మాలిటి సార్! ఆ నోటు రాగానే గ్లాసు వంపిస్తాను."

శ్యామలరావు గ్లాసు దొరికినంత సంతోషవడ్డాడు. నోట్ షీట్ మీద జోగారావు చెప్పినట్లే రాసి, బెల్ నొక్కాడు. చంద్రం రాలేదు. వేరే ఎవరో వచ్చారు. శ్యామలరావుకి ఆ కొత్త వ్యక్తిని చూసి ఆశ్చర్యం వేసింది. ఎవరో "ఏం వని?" అన్నాడు. వాడు తన కింద ప్యూనే అని గ్రహించలేకపోయాడు.

"సర్! మీరు బెల్ నొక్కారుగా?"

శ్యామలరావుకి మరింత ఆశ్చర్యం వేసింది. తన కింద ఇద్దరు ప్యూనులా? "నువ్వెక్కడ వని చేస్తున్నావు? చంద్రం ఏడీ?"

"నా పేరు శంకరం. మీ దగ్గరే వని చేస్తున్నాను. చంద్రాన్ని నేనే వంపించేశాను. అయ్యగారి వని నేను చూస్తానంటూ."

"నా దగ్గరే వని చేస్తున్నావా? నే నేనాడూ నిన్ను చూడలేదే? ఈ రోజే చేరేవా?"

"సర్! ఏడాది అయింది. ఇంతకాలం డి.ఎస్.గారి బంగళాలో వని చేస్తున్నాను."

"సరే! ఈ కాగితం స్టోరులో ఎస్.ఓ. జోగారావు కిచ్చి గ్లాను తీసుకురా" అన్నాడు.

"అలాగే సార్!"

శంకరం 'అలాగే' అన్నాడు కాని కదల్లేదు.

"ఏం నిల్చున్నా వేం?"

"అయ్యా! నా దో మనవి. నా ఫైలు మీద మీరు సంతకం చేస్తే నన్ను ఖాయం చేస్తారు. ఆ ఫైలు...

"నీ ఫైలు రానీ చూస్తాను. ముం దా గ్లాను విషయం చూడు." వా డెందుకు వచ్చాడో శ్యామలరావుకి అర్థమైంది.

"గ్లాను కేం సార్! చిటికలో తెస్తాను. కాని నా ఫైలు..."

"నీ ఫైలు వచ్చినట్టు లేదు. లేక ఈ ఫైళ్లలో ఎక్క డుందో ముందు నువ్వు నేను చెప్పిన వని చెయ్యి."

"చిత్తం!" అంటూ శంకరం ఇలా వెళ్లినవాడు అలా తిరి గొచ్చాడు. అతని వెంట ఎస్.ఓ. రామనాథం ఉన్నాడు.

"శంకరం! వెళ్లలేదా?"


"సర్! లిఫ్టు చెడిపోయింది. అది బాగు అవగానే వెళ్లాను. ఈలోగా నా ఫైలు. రామనాథంగారిని మీరు పిలిచారని తీసుకువచ్చేను. వారికైతే నా ఫైలు తేలికగా దొరుకుతుంది."

"సారీ, రామనాథం, నేను పిలవలేదు" అని అతడ్ని వంపించి - "చూడు శంకరం! నువ్వు గ్లాసైనా తీసుకురాలేదంటే చంద్రాన్ని వంపించు."

"వా డెందుకు సార్! నే తెస్తాగా. కాని నా ఫైలు..."

శంకరం వెళ్లిన ఒక గంటకు జోగారావు దగ్గర నుండి ఫోను వచ్చింది.

"మీ ప్యూను ఇప్పుడే వచ్చాడు. సారీ! గ్లానులు




స్టాకులో లేవు."

"... ... ..."

"గ్లానులు అనలే లేవని కాదు. పై అధికారులకు ఇచ్చే గ్లానులూ, స్టాఫ్‌కి ఇచ్చే సాదా గ్లానులూ ఉన్నాయి. మీ రేంకు ఆఫీసర్ల కిచ్చే గ్లానులు లేవు."


శ్యామలరావుకి కోపం వచ్చింది. "ఏదో ఒక గ్లాను తగలెయ్యి. మంచినీళ్లు త్రాగడానికి సాదా గ్లాను వనికి రానంటుందా?"

"అంత వనే! నా కొంప లంటుకుంటాయి. సాదా గ్లాను మీ కిచ్చినట్లు తెలిస్తే యు.ఎస్.గారు నన్ను దండిస్తారు."

"పోనీ ఆ సుపీరియరు గ్లాను వంపు."

"అది కుదిరేది కాదు, సార్! అది సెక్రెటరీలకు, ప్రిన్సివల్ సెక్రెటరీలకు, మంత్రులకు ప్రత్యేకం. అది మీ కిస్తే నే నేమని సంజాయిషీ చెప్పను?"

"... ... ..."



**ఆ, అంతే చేశా!**

"ఏంచెప్పమంటావు, పిన్నీ! మా ఆయనకు ఒక చెడ్డ అలవాటు ఉంది. చెప్పుకోవడానికి సిగ్గుగా ఉంది, పిన్నీ!"

"నాతో చెప్పుకోవటానికి సిగ్గెందుకు? చెప్పు!"

"ఎప్పుడూ గోళ్లు కొరుక్కుంటూ ఉంటారు."

"ఓస్, ఇంతేనా! అలాంటి దుర్గణమే మీ బాబాయికీ ఉంటే క్షణంలో మాన్పించాను."

"అలాగా! ఏ డాక్టరు దగ్గర కెళ్లారో నాకు కూడా కాస్త చెప్పవూ!"

"డాక్టరా, పాడా! వళ్లు రాలగొట్టాను."

"ఆఁ!"

కె. రామారావు [హైదరాబాదు]

"మీరు బాధవడకండి, సార్! ఇప్పుడే వది డజన్ల గ్లానుల కోసం శాంక్షను తీసుకుంటాను. రేవటి కల్లా గ్లాను మీ కిస్తాను... భలేవారే! ఎలా మరచిపోతాను? ... యు.ఎస్.గారు ప్రత్యేకంగా చెప్పారు."

ఆ రేపు వచ్చింది.

అదీ వెళ్లిపోయింది.

శంకరం శ్యామలరావు దగ్గరే కొలు వున్నాడు. గ్లాను మాత్రం రాలేదు.

"సార్! నా ఫైలు."

శ్యామలరావు తన ఫైళ్ల నెవరో అటూ ఇటూ చేశారని గ్రహించుకున్నాడు. బహుశా వీడే కాబోలు. తన ఫైలు కోసం...

"ఇక్కడ లేదు. ఆ ఎస్.ఐ.ను అడుగు."

"సార్! నేను మూడు రోజులై ఇక్కడ నా ఫైలు కోసం పడిగాపులు వడుతున్నాను. మీరు సంతకం చేస్తేనే కాని నా ఉద్యోగం ఖాయం కాదు. నే నింకా పెళ్లి చేసుకోవాలి, సార్! ఉద్యోగం ఖాయమైతే."

గ్లాను దొరకనందుకు శ్యామలరావుకి చిరాగ్గా ఉంది. 'నా ఫైలు - నా ఫైలు' అంటున్న వాడిమీదా కోపంగా ఉంది. ఏనాడూ కనిపించలేదు. ఇప్పుడు అవసరం పడింది కాబట్టి తన చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు.

"ముం దా గ్లాను సంగతి చూడు. జోగారావు నిన్ననే గ్లాను వంపిస్తా నన్నాడు."

"సార్! నేను గ్లాస్ తెస్తాను, సార్! ఈలోగా మరోమారు చూడండి. అది మీ టేబులుమీద లేకపోతే డి.ఏ.ని పిలిచి చీవాట్లు పెట్టండి."

"అలాగే!" చిరాగ్గా అన్నాడు.

కాని శంకరం వెళ్లినవాడు వెళ్లినట్లే తిరిగి వచ్చాడు. వాడు గ్లాను తేలేదు.

ఈ శంకరాన్ని వంపినా, ఫోనులో మాట్లాడినా ప్రయోజనం లేదని శ్యామలరావు స్వయంగా వెళ్లాడు.

"రండి సార్! మీ వనే చూస్తున్నాను. ఈ ఫైనాన్సు వాళ్లు చాలా తలతిక్క మనుషులు. ఈ నోటమీద - ఎన్ని ఆరాలు?"

"ఇంతకు ముందు ఎన్ని గ్లానులు, ఎప్పుడు

కొన్నారు? ఎంత ఖర్చు అయింది? కొత్తగా కొటేషన్లు పిలిచారా? ఒక ఆఫీసరుకి ఎన్ని నెలల కొక పర్యాయం గ్లాను ఇస్తారు? గ్లాసులు కొనడానికి డబ్బు ఉందా? లేక దానికోసం ఎలాట్‌మెంట్ కూడా కావాలా? ఒక్కమారు ఇన్ని గ్లాసు లెందుకు? తక్కువ గ్లాసులతో పని జరగదా?''

శ్యామలరావు చదివేడు.

"చూశారా వాళ్ల తలబిరుసుతనం! లేకపోతే బోడి గ్లాసుల కోసం ఇన్ని సవాళ్లా! మీ రేం దిగులు పడకండి! వాళ్లకు జవా బివ్వడం మాకు వెన్నతో పెట్టిన విద్య. ఎందుకు శాంక్షను చెయ్యరో నేనూ చూస్తాను'' అన్నాడు జోగారావు.

"జోగారావూ! ఆ ఫైలు అటు ఫైనాన్సుకి, ఇటు ఫ్లోర్సుకీ వెళ్తూ ఉంటే నాకు గ్లాసు దొరికేది ఎప్పుడు?''


"అది నిజమే ననుకోండి. శాంక్షను లేకుండా కొనలేంగా? అయితేనేం ఈమారు గట్టిగా రాస్తాం.''

"పాతిక రూపాయల మేరకు మీరు ఏ వస్తువునైనా కొనుగోలు చేయగలరు కదా? ముం దో అయిదో పదో గ్లాసు తెప్పించరాదూ?''

"అ దెలా కుదురుతుంది, సార్! వాళ్లు తలతిక్కతో ఇన్ని ప్రశ్నలు వేస్తే మేం గాజులు తొడుక్కుని కూర్చున్నామా? ఇది మాకు అప్రతిష్ఠ కాదూ? వాళ్ల చేత శాంక్షను చేయిస్తాము.''

శ్యామలరావుకి ఒక టర్థమైంది. ఈ గ్లాసుల కొనుగోలు చివరకు మంత్రిగారి దాకా వెళ్తుంది.

శ్యామలరావు తన సెక్షనుకి వస్తూ ఎస్టాబ్లిష్ సెక్షను దగ్గర రామకృష్ణ పలకరిస్తే అతనితో పాటు ఆ సెక్షనులోనికి వెళ్లాడు. అత నక్కడ సీనియర్ గుమస్తా.



**అద్దె**

ఒక ప్రయాణికుడు ఒక హొటల్ దగ్గర ఆగి సింగిల్ రూమ్ అద్దె వివరాలు కనుక్కుంటున్నాడు. "గ్రౌండ్ ఫ్లోర్‌లో రోజుకు వంద, ఫస్ట్ ఫ్లోర్‌లో డెబ్బై అయిదు, సెకండ్ ఫ్లోర్‌లో ఏభై" చెప్పాడు రిసెప్షనిస్టు.

"హొటల్ ఇంకా ఎత్తుగా ఉంటే బావుండేది" అనుకుంటూ వెళ్లిపోయాడు ఆ ఆసామీ.

సాయి [కానూరు]

మాటల సందర్భంలో గ్లాసు విషయం చెప్పాడు.

"అయ్యో! నా కా విషయం ఇంతవరకు ఎందుకు చెప్పలేదూ? నేను జోగారావుతో ఇప్పుడే మాట్లాడుతాను. పది నిముషాల్లో జోగారావు గ్లాసు తీసుకొని నీ గదికి వస్తాడు చూడు'' అన్నాడు.

శ్యామలరావు నమ్మలేకపోయాడు. తను యు.ఎస్.ని, జోగారావుని కలిశాడు. వాళ్ల దగ్గర గ్లాసులు లేవు. శాంక్షను కాలేదు. మరి రామకృష్ణ ఎలా సాధించగలడు?

"అది అంతేలే! ఆ జోగారావు పిలక మా చేతిలో ఉంది'' అన్నాడు రామకృష్ణ శ్యామలరావు సంశయం తెలుసుకొని.

అయినా ఒకరి మీద ఆధారపడితే గ్లాసు రాదు. మహా అయితే మూడు రూపాయ లవుతుంది గ్లాసు. తనే కొనుక్కుంటే సరి! సీటులో కూర్చుని బెల్ మ్రోగించాడు.

చంద్రం వచ్చాడు.

"ఆ శంకరం ఏడి?''

"శంకరం మీ పనిమీద బజారుకి వెళ్లాడు, సర్! అతని ఫైలు చూడండి సార్!''

"చంద్రం! ఫైళ్లు తాపీగా చూస్తాను కాని, నువ్వు బజారు కెళ్లి ఒక గాజు గ్లాసు కొని తీసుకురా'' అంటూ డబ్బు లిచ్చాడు. "త్వరగా రావాలి.''

మరో అరగంట తరువాత ముగ్గురు మనుషులు శ్యామలరావు గదిలో ప్రవేశించారు ఒక్కమారు.

చంద్రం - అతని చేతిలో గ్లా సుంది.

శంకరం - అతని చేతిలో గ్లా సుంది.

జోగారావు - అతని చేతిలో గ్లా సుంది.

"సర్! గ్లాసు ఖరీదు మూడు రూపాయలు. మిగిలిన డబ్బు లివి'' అన్నాడు చంద్రం.

"సర్! గ్లాసు వచ్చేవరకు మీరు నా ఫైలు చూసేలా లేరు. అందుకే కొని తెచ్చాను, సార్! ఇదిగో గ్లాసు. ఇక నా ఫైలు మీద సంతకం చేయండి.''

"సర్! రామకృష్ణ ఫోన్ చేశాడు, సార్! గ్లాసు మీ కివ్వడంలో ఆలస్యమైంది. మ రేమనుకోకండి. ఇదిగో గ్లాసు'' అన్నాడు జోగారావు.

"అయితే, ఫైనాన్సు వాళ్లను ఒక పట్టాన వదలం, సార్! వారికి మా డిపార్టుమెంటుతో పని ఉండదా?'' అని కూడా అన్నాడు జోగారావు!!

